www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -77 సోమవారం16 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## నిర్దేశించిన గడువులోగా భూ సమస్యల పరిష్కారం..




పదేళ్లలో పడ్డ గోసను రెవెన్యూ సదస్సుల్లో ఆవేదనతో రైతులు చెప్పుకుంటున్నారు..

7,578 రెవెన్యూ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు స్వీకరణ..

ఐదు నక్షా గ్రామాల్లో శరవేగంగా భూ సర్వే..

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ఆధునిక విద్యాబోధన

### సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో స్వచ్ఛంద సంస్థల ఒప్పందాలు



హైదరాబాద్ **జూన్ 15 ప్రజావినికిడి:** ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికతో కూడిన ఆధునిక విద్యాబోధనను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. దానిలో భాగంగా ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో విద్యారంగంలో స్వచ్ఛందంగా విశేష సేవలు అందిస్తున్న సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన

మిగతాది 2లో...



## నేడు ఎసిబి విచారణకు కెటిఆర్

హైదరాబాద్: **జూన్ 15 ప్రజావినికిడి:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి సోమవారం ఉదయం 10 గంటలకు విచారణకు ఎసిబి కార్యాలయంలో విచారణకు హాజరుకానున్నారు. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు పంపించగా, ఆ సమయంలో కెటిఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఎసిబికి కెటిఆర్ సమాచారం ఇచ్చారు.

మిగతాది 2లో

## జనగణనపై నేడు నోటిఫికేషన్

### ఏర్పాట్లపై అమిత్ షా సమీక్ష



**న్యూఢిల్లీ జూన్ 15 ప్రజావినికిడి:** దేశంలో జరిగే జనాభా లెక్కల ప్రక్రియ సంబంధిత నోటిఫికేషన్ సోమవారం (నేడు) వెలువడనుంది. ఈ విషయాన్ని అధికారిక ప్రకటనలో తెలిపారు. కాగా జనగణన ప్రక్రియ ఏర్పాట్లను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం సమీక్షించారు. అత్యంత విస్తృత స్థాయిలో జరగాల్సి ఉన్న 16వ సెన్సస్ ప్రక్రియకు ఈసారి కులాల వారి జనగణన కూడా తోడు కానుంది. మిగతా 2లో...

## పథకంలో చేరితే నెలకు రూ.3 వేల పింఛన్

రైతులకూ ఉంది పింఛన్ - కర్షకుల భవితకు కేంద్రం భరోసా

ప్రధానమంత్రి కిసాన్ మన్‌ధన్ యోజన ద్వారా వారికి జీవితకాల పింఛన్




## మూడో రోజు ఇరాన్- ఇజ్రాయెల్ దేశాల మధ్య భీకర దాడులు



ఇరాన్- ఇజ్రాయెల్ దేశాల మధ్య మొదలైన యుద్ధం నేటికి మూడో రోజుకి చేరింది. ఈ దాడులు ఇరు దేశాల మధ్య దశాబ్దాలలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో జరుగుతున్నాయి. అంతేకాదు, ఇవి.. రెండు దేశాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న శత్రుత్వాన్ని బహిరంగ యుద్ధంగా మార్చాయి. ఇరాన్- ఇజ్రాయెల్ శత్రుత్వం 1979 ఇరాన్ ఇస్లామిక్ విప్లవం నుంచి మొదలైంది. అప్పటి నుంచీ ఇరాన్.. ఇజ్రాయెల్‌ను శత్రుదేశంగా పరిగణిస్తూ వస్తోంది. హమాస్, హెజ్బొల్లా, ఇంకా.. హౌతీల వంటి ఇజ్రాయెల్ వ్యతిరేక సమూహాలకు మద్దతు ఇస్తూ వస్తోంది. ఇక, ఇజ్రాయెల్ మాత్రం ఇరాన్ అణు కార్యక్రమాన్ని తన ఉనికికి ముప్పుగా భావిస్తోంది. మిగతాది 2లో...

## పొగాకు రైతులను ఆదుకోండి

### హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్లపై కేంద్రమంత్రికి చంద్రబాబు వినతి

సీఎం చంద్రబాబుతో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ భేటీ

పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించాలని కోరిక

ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ జీఎస్టీపైనా చర్చ

రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం

**అమరావతిజూన్ 15 ప్రజావినికిడి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖామంత్రి పియూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలకమైన అంశాలపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర రైతులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా, హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పొగాకు ధరలు గణనీయంగా పడిపోయిన నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే సుమారు రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు ఆయన కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రక్రియ కోసం బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. మిగతాది 2లో...





## సైప్రస్‌కు చేరిన మోడీ

ఉగ్రవాదంపై పోరులో చేయూత -పరస్పర సహకారం దిశలో పర్యటన

సాదర స్వాగతం పలికిన ప్రెసిడెంట్ -రెండు రోజుల పర్యటన

- తరువాతి దశలో కెనడా జి 7 సదస్సుకు హాజరు

**నికోసియా జూన్ 15 ప్రజావినికిడి:** ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం సైప్రస్ చేరుకున్నారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ముందుగా ఆయన ఇక్కడికి చేరారు. ఆపరేషన్ సిందూర్ తరువాత ప్రధాని మోడీ విదేశీ పర్యటన చేపట్టడం ఇదే మొదటిసారి. రెండు దశాబ్దాలలో భారత ప్రధాని ఒక్కరు ఈ మధ్యధరా దేశానికి రావడం ఇదే తొలిసారి. సైప్రస్ పర్యటనలో భాగంగా ముందుగా ప్రధాని మోడీ దేశాధ్యక్షులు నికోస్ క్రిస్టోడైలిడెస్‌తో చర్చలు జరుపుతారని భారత అధికార వర్గాలు తెలిపాయి. ఉభయదేశాల ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతకు ఈ పర్యటన చేపట్టారు. 15, 16 తేదీలలో రెండు రోజుల పర్యటనకు సైప్రస్ వచ్చిన మోడీకి దేశాధినేత క్రిస్టోడౌలిడెస్ ఘన స్వాగతం పలికారు.

మిగతాది 2లో...

(మొదటి పేజీ తరువాయి)

# పొగాకు రైతులను ఆదుకోండి

రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా రూ.150 కోట్లను భరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. అంతేకాకుండా, పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి కీలక ప్రక్రియలను టొబాకో బోర్డు ద్వారా సమర్థవంతంగా నియంత్రించేందుకు వీలుగా ప్రస్తుత చట్టాలకు అవసరమైన సవరణలు చేయాలని కూడా ఆయన పీయూష్ గోయల్‌ను అభ్యర్థించారు.పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. ఈ సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్' లక్ష్యాల సాధనకు కూడా ఈ నిర్ణయం ప్రతికూలంగా పరిణమిస్తుందని సీఎం గుర్తుచేశారు.ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాల సమస్యను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరిపి, సుంకాల భారాన్ని తగ్గించేలా చూడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 8 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఆక్వా రైతులపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, మామిడి గుజ్జు (మ్యాంగో పల్ప్) పై ప్రస్తుతం ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కోరారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా గోయల్‌కు తెలియజేశారు. రాష్ట్ర రైతాంగం, పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# సైప్రస్‌కు చేరిన మోడీ

ఆపరేషన్ సింధూర్ తరువాత ప్రధాని మోడీ ఇక్కడికి రావడంతో ఇరువురు నేతల మధ్య ప్రధానంగా ఉగ్రవాద వ్యతిరేక చర్యలపైనే చర్చలు .ఉంటాయని భావిస్తున్నారు. టర్కీ మరికొన్ని దేశాలు పాక్‌తో వంతపాడుతూ భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ప్రధాని మోడీ సైప్రస్ నేతకు తెలియచేయనున్నారు. ఉగ్రవాదంపై పోరులో ఇరు దేశాల పరస్పర సహకారం అత్యవసరం అని మోడీ అభిప్రాయపడ్డారు.ఇక్కడ రెండు రోజుల పర్యటన తరువాతి కెనడా , క్రొయోషియోలలో కలిపి మోడీ మొత్తం ఐదు రోజుల విదేశీ పర్యటన సాగిస్తారు. తన సైప్రస్ పర్యటన గురించి ప్రధాని మోడీ ఎక్స్ సామాజిక మాధ్యమంలో తెలియచేసుకున్నారు.
తనకు సాదర స్వాగతం పలికినందుకు ఇక్కడి ప్రెసిడెంట్‌కు తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని స్పందించారు. వ్యాపార వాణిజ్య రంగాలు, సాంకేతిక విషయాలు, పెట్టుబడుల గురించి ప్రధానంగా చర్చలు ఉంటాయన్నారు. సైప్రస్ తరువాత ప్రధాని మోడీ ఈ నెల 17, 18 తేదీలలో కెనడా, క్రోయోషియాలకు వెళ్లుతారు. కెనడా పర్యటన అత్యంత కీలకం. సైప్రస్ భారత్‌కు మధ్యధరా ప్రాంతంలో అత్యంత సన్నిహిత దేశం అని, ఇయూ లో కూడా కీలకభాగస్వామ్యం అని ప్రధాని ఇక్కడికి రావడానికి ముందు ఢిల్లీలో స్పందించారు. వ్యాపార వాణిజ్య, పర్యాటక, పెట్టుబడులు, భద్రతా ఇతర కీలక రంగాలలో ఇరు దేశాల మధ్య సంబంధాల పటిష్టత కీలకం అని ప్రధాని తెలిపారు. నికోసియాలో మోడీ ప్రెసిడెంట్‌తో చర్చలు జరుపుతారు. కాగా లిమాసాల్‌లో జరిగే వ్యాపారవేత్తల సమావేశంలో పాల్గొంటారు. భారత్‌లో భారీ పెట్టుబడులకు వారిని ఆహ్వానిస్తారు. కెనడాలోని కనన్‌స్కిలో జరిగే జి 7 సదస్సులో కూడా భారత్ తరఫున ప్రధాని మోడీ ప్రాతినిధ్యం వహిస్తారు.

# జనగణనపై నేడు నోటిఫికేషన్

ఈ కార్యక్రమం 2027లో ఆరంభం అవుతుంది. రెండు దశల్లో పూర్తి కావాలని నిర్ణయించారు. జనగణన కార్యక్రమ ఏర్పాట్లను అమిత్ షా కేంద్ర హెూం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఇతర సీనియర్ అధికారుల సమావేశంలో అడిగి తెలుసుకున్నారు.అమిత్ షాకు సంబంధిత ప్రక్రియ ఏర్పాట్ల గురించి హెూం శాఖ కార్యదర్శితో పాటు జనాభా లెక్కల సంబంధిత కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణన్ , ఇతర సీనియర్ అధికారులు వివరించారు. అవసరం అయిన సిబ్బంది, జనగణనలో ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యల గురించి ఈ భేటీలో సమీక్షించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. జనాభా లెక్కల ప్రకియకు దేశవ్యాప్తంగా దాదాపు 34 లక్షల మంది వరకూ జనాభా లెక్కల సేకర్తలు , పూపర్‌వైజర్లు, వీరికి తోడుగా దాదాపు 1.3 లక్షల మంది వరకూ సెన్సస్ నిర్వాహకులు అందుబాటులో ఉంటారు. జనాభా లెక్కల ప్రక్రియ ఆరంభం తరువాత భారత్‌లో జరిగే 16వ సెన్సస్ ఇదే. ఇక దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతి క్రమంలో ఇది 8వ జనాభా లెక్కల సేకరణ అయింది.

## మూడో రోజూ ఇరాన్- ఇజ్రాయెల్ దేశాల మధ్య

# భీకర దాడులు

శుక్రవారం జూన్ 13, 2025న ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై దాడులు ప్రారంభించింది. తమ దేశానికి తీవ్రమైన ముప్పుగా భావిస్తున్న అణుకేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడులు జరిపింది. ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు సౌకర్యాలు.. నటాంజ్‌లోని అణు సమృద్ధీకరణ ప్లాంట్ లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడులు చేసింది. ఫలితంగా ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, టెహ్రాన్‌లోని రక్షణ మంత్రిత్వ శాఖ భవనాలు కుప్పకూలాయి. షహరాన్ ఆయిల్ డిపో, టెహ్రాన్‌లోని గ్యాస్ డిపో భారీ నష్టానికి గురయ్యాయి. దాదాపు 200కు పైగా యుద్ధ విమానాలు, డ్రోన్లుతో ఇరాన్ మీద ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఫలితంగా ఇరాన్‌లో 78 మంది మరణించారని, 320 మందికి గాయాలయ్యాయని ఇరాన్ ఐక్యరాజ్య సమితి రాయబారి తెలిపారు. ఇందులో సామాన్య పౌరులు, పిల్లలు కూడా ఉన్నారు.
దీంతో ఇరాన్ జూన్ 13, 14 తేదీల్లో ఇజ్రాయెల్ మీద ప్రతీకార దాడులు చేపట్టింది. 100 కంటే తక్కువ బాలిస్టిక్ మిస్సైల్స్, 100కు పైగా డ్రోన్లతో ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. టెల్ అవీవ్, జెరూసలేం, హైఫా, రిషోన్ లెజియోన్‌లోని సైనిక స్థావరాలు లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేసింది. అయితే, కొన్ని మిస్సైల్స్.. రిషోన్‌లోని నివాస ప్రాంతాలను, టెల్ అవీవ్‌లోని అపార్ట్‌మెంట్ బ్లాక్‌లను తాకాయి. దీంతో ఇజ్రాయెల్‌లో కనీసం 13 మంది మరణించారు, డజన్ల కొద్దీ గాయపడ్డారు. అయితే, ఇరాన్ దాడుల్ని ఇజ్రాయెల్ తన ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థ, అలాగే అమెరికా, బ్రిటన్, జోర్డాన్ సైనిక సహాయంతో చాలా మిస్సైల్స్‌ను అడ్డుకుని నష్టాన్ని కొంతమేర నివారించుకుంది. ఇరాన్ దాడుల్లో 10 మంది మరణించారు. దీంతో యుద్ధ తీవ్రత మరింత పెరిగింది.

# నేడు ఎసిబి విచారణకు కెటిఆర్

దానికి అంగీకారం తెలిపిన ఎసిబి.. ఇటీవల మరోసారి కెటిఆర్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా.. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి గతంలో ఒకసారి కెటిఆర్ ఎసిబి, ఇడి ముందు విచారణకు హాజరయ్యారు. జనవరి 6వ తేదీన న్యాయవాదులతో కలిసి ఎసిబి విచారణకు వెళ్లిన కెటిఆర్‌ను అధికారులు అనుమతించకపోవడం తిరిగి వెళ్లిపోయారు. తిరిగి మరోసారి జనవరి 8న ఎసిబి విచారణ హాజరు కాగా, ఆ రోజు దాదాపు 7 గంటల పాటు ఆయనను ఎసిబి విచారించింది. మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్‌ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్‌ఎన్ రెడ్డిలను ఎసిబి ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే.బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేస్ నిర్వహించా రు. అందులో రూ.55 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురు పేర్లను ఎసిబి ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసింది. ఎ1గా మాజీ మంత్రి కెటిఆర్, ఎ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఎ3గా హెచ్‌ఎండిఎ మాజీ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డిల పేర్లను ఎసిబి ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆ తరువాత జనవరిలో ముగ్గురిని వివిధ తేదీల్లో విచారించిన ఎసిబి.. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి కొంత సమాచారాన్ని సేకరించింది.

## పథకంలో చేరితే నెలకు

# రూ.3 వేల పింఛన్



**రైతులకూ ఉంది పింఛన్**
**- కర్షకుల భవితకు కేంద్రం భరోసా**
**ప్రధానమంత్రి కిసాన్ మన్‌ధన్ యోజన ద్వారా వారికి జీవితకాల పింఛన్**

**(హైదరాబాద్): జూన్ 15 ప్రజావినికిడి:**
నేల తల్లిని నమ్ముకొని ఆరుగాలం శ్రమిస్తారు రైతులు. ఒంట్లో ఓపికున్నంత వరకు పంటలు సాగు చేస్తారు. జాతికి మెతుకునిచ్చి బతుకు నిలుపుతాడు. దేశ సౌభాగ్యానికి పునాదిరాళ్లు సాగుదారులు. అన్నదాత చల్లగా ఉంటేనే, మన కడుపు చల్లగా ఉంటుంది. అటువంటి కర్షకులకు వయసుడిగిన తర్వాత నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. వృద్ధాప్యంలో వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తోంది.
అన్నదాతలు అరవై సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి నెలా రూ.3000ల చొప్పున సౌకర్యాన్ని కల్పిస్తోంది. వృద్ధాప్యంలో రైతులకు ఆసరా కల్పించేందుకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. 18 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉన్నకర్షకులు ఈ పథకానికి అర్హులు. ఐదెకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న కర్షకులు, పీఎం కిసాన్ లబ్ధిదారులు వివరాలు నమోదు చేసుకోవచ్చు. పన్ను చెల్లింపుదారులు, ఉన్నతమైన ఆర్థిక స్థితి కలిగి సామాజిక భద్రత పథకాల పరిధిలో ఉన్నవారికి ఇది వర్తించదు.60 సంవత్సరాల తర్వాత రైతుకు ప్రతి నెలా రూ.3000ల పింఛన్ వస్తుంది. ఒకవేళ రైతు మరణిస్తే నామినీగా ఉన్నవారికి ప్రతి నెలా రూ.1500 జీవిత కాలం అందుతుంది.



**దరఖాస్తు చేసుకోవడం ఇలా :**

తొలుత పీఎం కిసాన్ కేఎంవై పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. మొదట ఆధార్ కార్డు, నామినీ వివరాలతో అర్జీ డౌన్‌లోడ్ చేసుకొని సంతకం చేసి అప్‌లోడ్ చేయాలి. అనంతరం పింఛన్? కార్డు వస్తుంది. ప్రధానమంత్రి కిసాన్ పథకానికి అనుసంధానమైన బ్యాంకు ఖాతా నుంచి ప్రీమియం నగదు చెల్లించాలి.

# నిర్ధేశించిన గడువులోగా భూ సమస్యల పరిష్కారం..

**పదేళ్లలో పడ్డ గోసను రెవెన్యూ సదస్సుల్లో ఆవేదనతో రైతులు చెప్పుకుంటున్నారు..**
**7,578 రెవెన్యూ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు స్వీకరణ..**
**ఐదు నక్షా గ్రామాల్లో శరవేగంగా భూ సర్వే.. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

**(హైదరాబాద్): జూన్ 15 ప్రజావినికిడి:**
రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై రైతులు చేసుకున్న దరఖాస్తులను నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించాలని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 3వ తేదీ నుంచి హైదరాబాద్ జిల్లా మినహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఇప్పటి వరకు 561 మండలాల్లో 7,578 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వెల్లడించారు.ఈ సదస్సుల్లో 4.61లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈసదస్సులు ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.
వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మానవతా దృకృథంతో వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణపై అధికారులతో ఆదివారం నాడు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూభారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్టు 15వ తేదీనాటికి అన్ని భూ సమస్యలను పరిష్కరించాలని ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు.
గత పదేళ్ల కాలంలో భూ సమస్యలకు సంబంధించి రైతులు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు.ధరణి చట్టం వచ్చాక తమ ప్రమేయం లేకుండానే రైతులు భూ సమస్యల్లో చిక్కుకున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ యంత్రాంగం ధరణి



కారణంగా ఉత్సవ విగ్రహాల్లా మారిపోయారు. ప్రతిదానికి కోర్టు మెట్లు ఎక్కడమేతప్ప రైతుకు మరోదారి లేకుండా పోయింది.దాదాపు గత రెండు నెలలుగా భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దాదాపు 50 ప్రాంతాల్లో తాను స్వయంగా పాల్గొనడం జరిగిందని, ఆసదస్సుల్లో రైతులు తమ గోసను ఆవేదనతో చెప్పుకోవడం తనను ఎంతో బాధకు గురిచేసిందన్నారు.
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం.ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా రైతులకు మేలు చేసేలా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.

**శరవేగంగా భూ సర్వే**

రాష్ట్రంలో తరతరాలుగా సర్వే చేయని లేదా సర్వే రికార్డులు లేని ఐదు నక్షా గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన భూసర్వే శరవేగంగా సాగుతోందని మంత్రి పొంగులేటి తెలిపారు.
రాష్ట్రంలో నక్షా గ్రామాలను గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సర్వే చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 413 నక్షా గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా గత నెల మూడవ వారం నుంచి సర్వేను ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పైలెట్ గ్రామాలుగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్‌లో 422 ఎకరాలకు 337 ఎకరాల్లో సర్వే పూర్తయిందన్నారు. జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామంలో 626 ఎకరాలకు 269 ఎకరాలు,ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ లోని 845 ఎకరాలకు 445 ఎకరాలుములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురులో 502ఎకరాలకు 232 ఎకరాలు సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ లో 593 ఎకరాలకు 308 ఎకరాలలో సర్వే పూర్తయిందని తెలిపారు మొత్తం ఐదు గ్రామాల్లో 2988 ఎకరాలకు గాను ఇప్పటివరకు 1591 ఎకరాల్లో సర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు.మరో వారం పదిరోజుల్లో సర్వే ప్రక్రియను మొత్తం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.
చిన్న వివాదాలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో భౌతికంగా ఈ సర్వే జరుగుతోందని మంత్రి వివరించారు.ఈ నూతన విధానాల వల్ల భూమి సమాచారం, పారదర్శకత,వివాద పరిష్కారం,భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా

# ఆధునిక విద్యాబోధన

(మొదటి పేజీ తరువాయి)
ఆరు ప్రముఖ సంస్థలతో విద్యాశాఖ ఈ ఒప్పందాలు చేసుకుంటుందని తెలిపారు. నందన్ నీలేకని నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్‌పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తున్న పైజామ్ పౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థలు ప్రభుత్వంతో ఈ ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తుంది.%-% నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌తో 540 పాఠశాలల్లో పని చేస్తుంది. దశలవారీగా 33 జిల్లాల పరిధిలో 5 వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరిస్తుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు,



మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.%-% ఫిజిక్స్ వాలా ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు విదార్థుల్ని సన్నద్ధుల్ని చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తారు.%-% ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో వీడియో ఆధారిత స్టీమ్ ద్వారా శిక్షణ అందిస్తుంది.%-% డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 (ఇంటర్) వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలను ప్రారంభిస్తుంది.%-% పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్‌పై శిక్షణ ఇస్తుంది.
%-% ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు, బాలికల అక్షరాస్యత, విద్యావకాశాలను మెరుగుపరుస్తుంది.ఈ ఒప్పంద కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్, విద్యాశాఖ స్పెషల్ సెక్రటరీ హరిత, ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సీఈవో జగదీశ్‌బాబు, ప్రజ్వల ఫౌండేషన్ చీఫ్ డాక్టర్ సునీతా కృష్ణన్, ఫిజిక్స్ వాలా కో-ఫౌండర్ ప్రతీక్ మహేశ్వరి, ఖాన్ అకాడమీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ స్వాతి వాసుదేవన్, పైజామ్ పౌండేషన్ ఫౌండర్ షోయబ్‌దార్, ఎడ్యుకేట్ గర్ల్స్ సీఇఓ గాయత్రి నాయిర్ లోబో తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
సోమవారం16 జూన్ 2025

# శిల్పకళకు ఆధ్యుడు విశ్వకర్మ

### :బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 - సూరారం కాలనీ డివిజన్ సూరారం గ్రామంలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారుఈసందర్భంగా వారుమాట్లాడుతూ, విశ్వకర్మ ప్రాచీన శిల్పకళకు ఆధ్యుడని అన్నారు.




ప్రతీ సంవత్సరం విశ్వకర్మ జయంతి కుత్బుల్లాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి. హేమలతా సురేష్ రెడ్డి,విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం,పోచమ్మ దేవాలయం చైర్మన్ ఎస్.జీవన్ రెడ్డి, శ్రీవిరాట్విశ్వబ్రాహ్మణసేవసంఘం అధ్యక్షులు పి.కృష్ణమాచారి, కార్యనిర్వహక అధ్యక్షులు కమ్మరి లక్ష్మణా చారి,సమ్మి రెడ్డి, వాసుగుప్త,పెంటాచారి,సోమచారి,రామాచారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కనకచారి,కస్తూరి బాల్ రాజ్,కమలాకర్,ఏవీ శేషా చారి,తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహా భాగ్యం..

### ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభించిన డిప్యూటీ మేయర్ ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ లో 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు రిచ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,మాజీ కార్పొరేటర్ రవి కిరణ్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ క్యాంపులో పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న రిచ్ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 7వ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్,191 ఎన్టీఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రాజేష్,వైస్ ప్రెసిడెంట్ నర్సింహా నాయక్,జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఉపేందర్,ట్రెజరర్ మోహన్,191ఎన్టీఆర్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి,కాలనీ వసూలు మల్లారెడ్డి, బ్రహ్మచారీ,పూర్ణ, ప్రదీప్,మహేందర్, ఆనంద్,జితేందర్ కార్పొరేషన్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు..

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా వారి నివాసం వద్ద శాలువాతో సత్కరించి పూలబోకెను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.తెలిపిన వారిలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ తో పాటు వడ్డెర సంఘం తెలంగాణ లక్ష్యసాధన రాష్ట్ర అధ్యక్షుడు,ట్రస్ట్ చైర్మన్ జరిపేటి సత్యనారాయణ



రాజు, వడ్డెర సంఘం తెలంగాణ గన్ను దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి అంతయ్య, వడ్డెర సంఘం ముఖ్య సలహాదారుడు,ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ ఓర్సు కృష్ణయ్య,వడ్డెర సంఘం నాయకులు చంద్రయ్య,మక్కలి పెంటేష్,రాము తదితరులు ఉన్నారు.

# దేవాలయానికి విరాళం

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి విభాగం నాయకులు అంబర్పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గుర్రం రాజశేఖర్ గంగపుత్ర రామంతాపూర్ టీవీ స్టూడియో వద్ద ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం అమ్మవారిని దర్శించుకుని దేవాలయ పునర్నిర్మాణం కోసం తన వంతు విరాళాన్ని దేవాలయ కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ



ఉన్న అమ్మవారు చాలా మహిమాన్వితమైన అమ్మవారుగా,కొలిచిన వారికి కొంగుబంగారంగా ఉన్న అమ్మవారిని దర్శించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు రఘు, రమేష్,వీరేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన కాటం ప్రదీప్ కుమార్ గౌడ్..




**ప్రజావినికిడి, (దేవరకద్ర):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రగతి భవన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ ఆదివారం నాడు ప్రగతి భవన్లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్కను ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ కాశీ జగద్గురు డా.చంద్రశేఖర శివాచార్య మహాస్వముల వారి ఆశీర్వాదం తీసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### గిరిజన నేత రఘు నాయక్ జన్మదిన సందర్భంగా వేద పాఠశాల విద్యార్థులకు అన్నదానం కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం శివారులో కిషన్ నగర్ కాశీ వేద పాఠశాలలో శ్రీ కాశీ జగద్గురు డా.చంద్రశేఖర శివాచార్య మహాస్వములవారి ఆశీర్వాదం తీసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,గిరిజన నేత రఘు నాయక్ జన్మదినం సందర్భంగా వేద విద్యార్థులులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడు అగ్గనూర్ బస్వం,కిషన్ నగర్ వేద పాఠశాల అధ్యాపకుడు సంగయ్య స్వామి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, రఘు నాయక్, ఇబ్రహీం,బాలరాజు గౌడ్,కె కె కృష్ణ,బుడ్డ నర్సింమా,అంజి యాదవ్,మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులుగా సదర్ శ్రీనివాస్ యాదవ్ ఎన్నిక..

### -జిల్లా అధ్యక్షుడు శ్రీను యాదవ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ.

### -ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలి.. - బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ..

### - నూతన జిల్లా అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన బీసీ సేన శ్రేణులు.

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని, భారతదేశంలో బడుగు బలహీన వర్గాలైన బీసీలు సమాజంలో గణనీయమైన వాటా కలిగి ఉన్నారని సంఖ్యాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ, సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా ఇంకా ఆశించిన స్థాయిలో ఎదగలేకపోయామని బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.ఇక పై ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులుగా శ్రీను యాదవ్ ను ఎన్నుకున్న సందర్బంగా ఆదివారం షాద్ నగర్ బైపాస్ లోని హెూటల్ ఎన్ హెచ్ 44 లో నియోజకవర్గం అధ్యక్షులు కత్తి శేఖరప్ప ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ,బీసీ సమాజాభివృద్ధి కోసమే బీసీ సేన పని చేస్తుందని, మనమంతా ఐక్యతగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.మన హక్కులు, మన ఉద్యోగాలు మనం సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.బీసీ సమాజ అభివృద్ధి కోసం ఆర్.కృష్ణయ్య 45ఏళ్లుగా ఎన్నో పోరాటాలు చేస్తున్నారని,నేడు బీసీ లకు 44శాతం రిజర్వేషన్ వచ్చింది అంటే అది ఆయన వల్లే అని బర్క కృష్ణ కొనియాడారు.ఆర్. కృష్ణయ్య అడుగు జాడల్లో



నడుస్తూ మనమందరం బీసీల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు.గత 5 నెలల్లోనే షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రతి పల్లెకు బీసీ సేన చేరుకుందని,అందుకు కృషి చేసిన బీసీ సేన శ్రేణులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సదర్ శ్రీను యాదవ్ బీసీ సేన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని,ఇదే విధంగా కొనసాగుతూ బీసీ సేన ను మరింత పటిష్టం చేయాలని ఆయన కోరారు. అనంతరం బీసీ సేన జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ,బీసీ సేన అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాను అని,అందరి సహకారంతో,జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆధ్వర్యంలో ముందుకు సాగుతానని ఆయన అన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ను బీసీ సేన శ్రేణులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నియోజకవర్గం మహిళా అధ్యక్షులు వరలక్ష్మి,కార్యదర్శి శారద,ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు వెంకటేష్, కేశంపేట అధ్యక్షులు దేవేందర్, నియోజకవర్గం మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, ఫరూఖ్ నగర్ మండలం మహిళా అధ్యక్షులు జలజక్క, ఉపాధ్యక్షులు స్రవంతి రాజ్ బీసీ సేన నేతలు భాగ్యలక్ష్మి, అనిత, శ్రీనివాస్,శివకుమార్, మహేష్,వరప్రసాద్, గణేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు..

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి వర్యులు శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి జన్మదినం సందర్బంగా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన కిషన్ రెడ్డి, తెలంగాణా రాష్ట్ర సాధనలో అలాగే భారతీయ జనతా పార్టీ లో అనేక సంవత్సరాలుగా కిషన్ రెడ్డి క్రమ శిక్షణ నిబద్దతతో సిద్ధాంతవాది గా పని చేస్తూ అంబర్ పేట్ నుండి మూడు సార్లు ఎమ్మెల్యే గా, సికింద్రాబాద్ నుండి రెండు సార్లు ఎంపీ గా కేంద్ర మంత్రి గా ఎదిగారు.సామాన్య కార్యకర్తలు పార్టీ లో కష్టపడి పని చేస్తే ప్రత్యేక గుర్తింపు ఉంటుంది అనడానికి కిషన్ రెడ్డి నిదర్శనం.అధిష్టానం ఏ బాధ్యత అప్పగించినా అదేవిదంగా పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేసారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, అవినీతికి తావు లేకుండా సమాజ అభివృద్ధి కోసం పాటు పడిన నాయకుడు కిషన్ రెడ్డి.అదేవిదంగా నేను రెండు సార్లు ఎమ్మెల్సీ గా,రెండు సార్లు ఎమ్మెల్యే గా పోటీ చేయడం లో, అదేవిదంగా రాజకీయాలలో నాకు కిషన్ రెడ్డి అత్యంత ఆత్మీయులు.

పార్టీ లో సిద్ధాంతం కోసం,అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు కిషన్ రెడ్డి, రాజకీయాలలో నేటి యువతరానికి కిషన్ రెడ్డి ఆదర్శం.

కిషన్ రెడ్డి కి ఆయురారోగ్యాలు దేశ అభివృద్ధి కోసం పని చేసే శక్తిని ప్రసాధించాలని కోరుకుంటున్నాను.



# ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చెయ్యండి..

### అఖిలపక్ష నాయకుల పిలుపు..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా తేదీ 17జూన్ నాడు నిర్వహించే ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చెయ్యాలని నేడు షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో వామపక్ష పార్టీల నాయకులు గోడపత్రికను విడుదల చెయ్యడం జరిగింది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ ఏసురత్నం,సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణ్,సిపిఐ ఎమ్ ఎల్ నాయకులు అనురాధ,శివబాబు, మాస్ లైన్ కార్యదర్శి ప్రవీణ్,సిపిఎం నాయకులు అంజయ్య,సత్యం, స్వాతి లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ,దేశంలో మావోయిస్టు లను ఏరివేత పేరుతో చంపుతాం అని బహిరంగాగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన మనిషి జీవించే హక్కును కాలరాయడమే నని,చర్చలు జరుపడానికి సిద్ధం అని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమాని,ఇతర దేశాలతో చర్చలు జరుపడానికిసిద్ధమైనప్రభుత్వం,స్వంత పౌరులతో చర్చలు జరపకపోవడం బీజేపీ దుర్నీతిని తెలియచేస్తుందని, ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టు లను అంతం అనే పేరుతో ఖనిజాలను అడవులను కార్పొరేట్ సంస్థలకు ధరదత్తం చెయ్యడేమనని పర్యావరనం ను కాపాడుకోవాలంటే ఆపరేషన్ కాగార్ ను ఆపాల్సిందే నని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలాని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి,వంశీ, జంబూ,లక్ష్మి,సిపిఎం నాయకులు శ్రీను,కరుణాకర్,ఎమ్ డి బాషా తదితరులు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మహిళలు కదలండి.. మన శక్తిని చాటండి..

## బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ..

## కంసాన్ పల్లి, గుచ్చిగూడ గ్రామాలలో మహిళా కమిటీల ఏర్పాటు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మహిళలంతా ముందుకు కదిలి మహిళా శక్తిని చాటాల్సిన తరుణం ఆసన్నమైందని..బీసీ మహిళల అభ్యున్నతికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని జాతీయ బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ అన్నారు.ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి,బుజ్జి గూడ గ్రామంలో గ్రామ కమిటీలను ఆమె ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక సమస్యలపై పోరాడేందుకు ప్రతి బీసీ మహిళ ముందుకు రావాలని కోరారు. మహిళలందరినీ ఏకతాటిపైకి తీసుకు వచ్చి రాజకీయంగా, సామాజికంగా వారిని చైతన్యవంతులను చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి చౌదరిగుడా మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్,ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ తదితరులు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

లికొత్త కమిటీలు ఇవే..

కంసాన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా గండమొల్ల శ్రీదేవి, ఉపాధ్యక్షురాలుగా గొల్ల అరుణ,ప్రధాన కార్యదర్శిగా కొండమొల్ల అనిత, కార్యదర్శిగా ముష్టి రేవమ్మ,సహాయ కార్యదర్శిగా ఎండి జహీదా ఎన్నికయ్యారు. అదేవిధంగా బుచ్చిగుడా మహిళా కమిటీ అధ్యక్షురాలిగా మేడిపల్లి సత్యమ్మ, ఉపాధ్యక్షురాలుగా చీపిరి మాధవి,ప్రధాన కార్యదర్శిగా కోరేటి స్వప్న,కార్యదర్శులు బతుకు లక్ష్మమ్మ, సహాయ కార్యదర్శిగా కుమ్మరి నాగలక్ష్మి, కోశాధికారిగా కృష్ణవేణి ఎన్నికయ్యారు.గ్రామ పెద్దలు,మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ

## -టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి కృషి చేయండి -రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయనపిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా నిస్వార్థంగా, నిర్భయంగా వృత్తిలో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఆదివారం కరీంనగర్ లోని టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో ఫెడరేషన్ జిల్లా సీనియర్ ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య అధ్యక్షతన జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. సమస్యలపై పోరాడేందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని, రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పాలకుల పక్షాన చేరి పదవులు పొంది జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేని సంఘాలకు సమస్యలపై నిజాయితీగా పోరాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల పట్ల నమ్మక విశ్వాసం కోల్పోయారని, అందుకే ఆయా సంఘాల నుంచి పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు.రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో యూనియన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు.జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, పాలకుల వివక్ష వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడి బాధ్యతలను నల్లగొండ సత్తయ్యకు అప్పగిస్తూ జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం సంఘం సభ్యులకు అధ్యక్షుడు మామిడి సోమయ్య ఫెడరేషన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు,ఫెడరేషన్ నాయకులు గాదె కరుణాకర్ రావు, సిహెచ్ వెంకట్ రాజు, అతికం రాజశేఖర్, కొమ్ము గణేష్,చట్ల శంకర్,గుండి కిరణ్, సురేష్,శంకర్ రెడ్డి, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమావేశం..



**ప్రజావినికిడి,(పాలేరు):**
కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని.. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమావేశం...ఒక్కో మండలం వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి...

ఈ సందర్భంగా మంత్రి కామెంట్స్

ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్‌రేపటి కేబినెట్ సమావేశంలో చర్చించక ఎన్నికల తేదీ పై స్పష్టత ఇస్తాం..తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలుఅవి పూర్తయిన వెంటనే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలుఆయా గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉండాలి.నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

ఎన్నికలకు రావడానికి 15రోజుల గడువు మాత్రమే ఉంది కాబట్టి...మీ మీ గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వండిరిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుంది. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చడం జరిగింది.రాబోవు వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకొని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమా చేయడం జరుగుతుంది.సంక్షేమ పథకాల ఆవశ్యకతను ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేమీ మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు..వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా మీరే చూసుకోవాలి.

## ఘనంగా రఘునాయక్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో షాద్ నగర్ ఎమ్మెల్యే నివాసంలో గిరిజన నేత రఘు నాయక్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి.రాష్ట్ర నాయకుడు ఇబ్రహీం,మహబూబ్, నవీన్,మాణిక్యం తదితరులు ఉన్నారు.

## డ్రైనేజ్ సమస్యను పరిశీలించిన కార్పొరేటర్ పవన్..



**ప్రజావినికిడి,(కొత్తపేట):**
ఆదివారం రోజు మారుతి నగర్ లో డ్రైనేజ్ సమస్యను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కాలనీలో డ్రైనేజ్ లైన్ అంత నిండిపోయి డ్రైనేజ్ మురికి నీరు అంత అపార్ట్మెంట్ లో అలాగే రోడ్డుపై వరదలా పడుతుందని కాలనీ ప్రజలకు చాలా ఇబ్బంది కరంగా మారుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ కు తెలియజేశారు. వారు వెంటనే జలమండలి అధికారులతో మాట్లాడటం జరిగింది. డ్రైనేజ్ లైన్ అంత శుభ్రం చేయాలని మ్యాన్ హోల్స్ అన్ని మరమ్మతులు చేయించాలని కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలియజేశారు. కాలనీలో ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులకు తెలియజేశారు.ఈ పరిశీలనలో కాలనీ వాసులు ప్రసాద్ యాదవ్,శంకర్ రావు, నాయకులు తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సోలిపూర్ గ్రామంలో ఘనంగా బొడ్రాయి పండుగ మహోత్సవం..

## బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు.. నాయకులు.. సాయంత్రం బోనాల కార్యక్రమం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు సోలిపూర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉదయం బొడ్రాయి పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సోలిపుర్ లో బొడ్రాయి ప్రతిష్ఠించి 3ఏళ్ళు పూర్తిఅయిన సందర్భంగా ఆదివారం రోజు పూజలు సాయంత్రం 5 గంటలకు బోనాల పండుగ జరుపబడుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ముఖ్య నాయకులు, ప్రజలు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూజారులు,సునీల్ పంతులు వెంకటేశ్వరరావు, అభిషేక్ పంతులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, శివరాములు యాదవ్, పులిమామిడి రాజేష్ గౌడ్,సింగపాగ అనిల్ కుమార్,చీపిరి వెంకటేష్ యాదవ్, చీపిరి రమేష్ యాదవ్, సతీష,వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, కృష్ణయ్య,మున్నూరు నరేందర్,చీపిరి బాల్రాజ్,చీపిరి లక్ష్మయ్య,అంజయ్య, యాదయ్య,కృష్ణయ్య, సింగపగ వెంకటేష్, అంజిరెడ్డి,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..



**ప్రజావినికిడి(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు,వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# శ్రీవాసవి సేవక్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం..



**ప్రజావినికిడి,(నిజాంపేట)**
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ పార్కులో శ్రీ వాసవి సేవక్ సంఘం ఆధ్వర్యంలో,రమేష్ క్లినిక్ నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ఆదివారం అత్యంత విజయవంతంగా జరిగింది.ఈ ఆరోగ్య శిబిరంలో ప్రతి రోగికి సుమారు ?10,000 విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రమేష్ ఎంతో నిబద్ధతతో నిర్వహించగా,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి అలాగే ఇతర ప్రతినిధులు హాజరై శిబిరాన్ని విజయవంతం చేయడంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు.శ్రీ వాసవి సేవక్ బృందం చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు ప్రశంసించారు.వాసవి సేవక్ ప్రెసిడెంట్ అల్లాడి మహేష్ టీంను అభినందించారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి...

## పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి స్థానిక నేతలు...



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ లోని శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర చిప్ విప్ అదేవిధంగా శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సర్దార్ పటేల్ సేవలు మరువలేని అవిమనందరి గుండెల్లో చిరస్థాయిగా లేచిపోతాయి.. అందరంఆయన అడుగుజాడల్లో నడుద్దాం అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సీఎస్కే విల్లాస్ కాలనీ అభివృద్ధి..

**పార్టీలకతీతంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం**

**కన్నుల పండుగగా సాగిన నూతన సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం.**

**నూతన కాలనీ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ తో సభ్యుల్లో నూతన ఉత్సాహం**

**కలిసికట్టుగా నడుద్దాం...కాలనీని అభివృద్ధి చేసుకుందాం ... గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య యాదవ్.**

**మహిళలు అభివృద్ధి కమిటీలో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉంది... నూతన అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్.**

**భిన్నత్వంలో ఏకత్వం లాగా.... సీఎస్కే విల్లాస్ లోని ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధి...దిడ్డి గోపాల్ నారాయణ.**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండ దండలతో ఆయన ఆశీర్వాద బలంతో సీఎస్కే విల్లాస్ కాలనీ అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని, పార్టీలకతీతంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ మరియు మహిళా సభ్యులతో కలిసి షాద్ నగర్ పట్టణంలోనే సీఎస్కే విల్లాస్ కాలనీ నెంబర్ వన్ గా నిలవాలని గౌరవాధ్యక్షుడు అరటి యాదయ్య అందరినీ కోరారు. సీఎస్కే విల్లాస్ కాలనీ అభివృద్ధి కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులందరూ సీఎస్కే విల్లాస్ లోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మెయిన్ పార్క్ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, విల్లాస్ లోని మహిళా మణులందరూ వేదమంత్రోచ్చరణాలతో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షునిగా అరటి యాదయ్య, నూతన అధ్యక్షునిగా బంటారం మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ప్రసన్న, కోశాధికారిగా బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్, బి శ్రీకాంత్ రెడ్డి, ఎం అరుణ, కే భాగ్యలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా పి బిక్షపతి,ఈ దత్తాత్రేయ,నాగిళ్ళ కిషోర్, ప్రశాంత్, రాఘవేందర్ రెడ్డి,డి సునీత,న్యాయ సలహాదారులుగా ఇంజమూరి నర్సింలు, జే హరికిషన్,కే హరీష్, మీడియా ఇన్చార్జిలుగా బి రాఘవేంద్ర గౌడ్, పి సందీప్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా అక్కడికి విచ్చేసిన విల్లాస్ యజమానులు అందరూ నూతన కమిటీ సభ్యులను శాలువాలు అలాగే పూలదండలతో సత్కరించారు.
అనంతరం సాగిన కార్యక్రమంలో
గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య , నూతన అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్ లు మాట్లాడుతూ. ప్రమాణ స్వీకారం చేసిన ఏకగ్రీవ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ సీఎస్కే విల్లాస్ కాలనీ అభివృద్ధి కొరకై యువత ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని, పార్టీలకతీతంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఈ కమిటీ కాలనీ అభివృద్దే తమ ధ్యేయంగా పనిచేయాలని, ఏ సమస్య వచ్చినా అందరూ కలిసికట్టుగా నిర్ణయం తీసుకోవాలని, అందరి అభిప్రాయాలు ఆకాంక్షల మేరకే సమిష్టి నిర్ణయాలు తీసుకుని కాలనీ అభివృద్ధికై పాటుపడాలని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండదండలు నూతన కమిటీకి మెండుగా ఉన్నాయని, కాలనీ అభివృద్ధి కొరకై ఎమ్మెల్యే తో పాటు ఎంపీ ని, అధికారులు అందర్నీ కలుపుకొని పోయి గణనీయంగా కాలనీని అభివృద్ధి చేయాలని, ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి కాలనీలోని మహిళా మణులు అందరూ రావడం చాలా సంతోషకరమైన విషయమని, అభివృద్ధి విషయంలో మహిళలందరూ తమ అభిప్రాయాలు కూడా నూతన కమిటీకి తెలియజేయాలని, కాలనీ అభివృద్ధి విషయంలో మహిళలందరూ ప్రత్యేక పాత్ర పోషించి, అభివృద్ధి కొరకై ఏర్పడిన ఏకగ్రీవ నూతన కమిటీని ముందుండి నడిపించాలని, రిజిస్ట్రేషన్ లేకుండా కూడా కొంతమంది నూతన కమిటీ అంటూ ముందుకు వచ్చి ఎన్ని అవాంతరాలు సృష్టించినా కూడా, మనమందరం ఏకతాటిపై నిలబడి కాలనీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని, కాలనీ అభివృద్ధి విషయంలో సమావేశాలుఏర్పాటు చేసుకుని అందరి ఆలోచనలు ఆశయాలకు అనుగుణంగా కాలనీని అభివృద్ధి చేయాలని, కాలనీ అభివృద్ధి విషయంలో పార్టీలకతీతంగా పనిచేయాలని,ఎవరు కూడా ఏకపక్ష నిర్ణయాలతో ముందుకు పోవద్దని సమిష్టి నిర్ణయమే మన కాలనీ అభివృద్ధి అని ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య, నూతన అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్ అన్నారు.
దిడ్డి గోపాల్ నారాయణ మాట్లాడుతూ.
భారతదేశంలో అన్ని కులాలు అన్ని మతాల ప్రజలు జీవిస్తున్నట్టుగానే మన సీఎస్కే విల్లాస్ కాలనీలో కూడా అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తున్నారని భిన్నత్వంలో ఏకత్వం లాగా మన సీఎస్కే కాలనీ కూడా షాద్ నగర్ పట్టణంలో నెంబర్ వన్ గా నిలవాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి అభివృద్ధి విషయంలో కొన్ని సూచనలు సలహాలు చేశారు.అభివృద్ధి విషయంలో నూతన కమిటీకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అందరం కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకున్నప్పుడే కాలనీ అభివృద్ధి జరుగుతుందని, డ్రైనేజీ వ్యవస్థ రోడ్ల వ్యవస్థ చెట్ల పెంపకం, పార్కుల పరిశుభ్రత ఇవన్నీ నిరంతరాయంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలు కాబట్టి సీఎస్కే విల్లాస్ లోని యజమానులందరి సహాయ సహకారాల అవసరం ఉంటుంది కాబట్టి విల్లాస్ లోని యజమానులు అందరూ అభివృద్ధి విషయంలో నూతన కమిటీకి సహకరించి సీఎస్కే విల్లాస్ ను షాద్ నగర్ లోనే నెంబర్ వన్ నిలపాలని అందరినీ కోరారు.కన్నుల పండుగగా సాగిన సీఎస్కే విల్లాస్ ఏకగ్రీవ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి విల్లాస్ లోని యజమానులు అందరూ,కాలనీలోని మహిళలందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన దాస చంద్ర శేఖర్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తో పాటు,ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గ కమిటీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# బ్యాడ్మింటన్ పోటీలు క్రీడాకారుల్లో పోటీ తత్వం,మరింత నైపుణ్యాన్ని పెంచుతాయి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
130 - సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్ నాయక్ నగర్ ఇండోర్ స్టేడియం నందు గత రెండు రోజులుగా "ఏస్ స్పోర్ట్స్ క్లబ్" ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,క్రీడలు క్రీడాకారుల్లో పోటీ తత్వం,మరింత నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని, నేటి ఆధునిక యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను అలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతున్నారు. అనంతరం ప్లాటినం విభాగం,గోల్డ్ విభాగాలలో విజేతలుగా నిలిచిన చంద్రబాబు,దిలీప్, చంద్ర గోపి,ఎస్వీఎల్ ప్రసాద్,స్వామి, రామంత్,అశోక్, జీవన్ లతో పాటు రన్నరప్ గా నిలిచిన శ్యామ్,భరత్,భరత్, జితేంద్ర,ప్రసాద్,అశోక్, కన్న,జ్యోతిర్మయి లతో పాటు తృతీయ, నాల్గవ స్థానం సాధించిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలతా సురేష్ రెడ్డి,మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ,ఏవి శేషా చారి, భాస్కర్ రెడ్డి,అనిల్, ఎస్.ఆర్. నాయక్ నగర్ , అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ అపార్ట్మెంట్ లకు కార్యవర్గ సభ్యులు రమణ, రామకృష్ణ, సత్యనారాయణ, గణేష్,పూర్ణచందర్ గుప్తా,మహేష్,దుర్గా ప్రసాద్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సుమన్ టీవీ డాక్టర్ అవార్డుల ప్రధానోత్సవం..

## వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలి : మధుయాష్కి గౌడ్..









**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
హెచ్ఐసిసి నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన 'సుమన్ టీవీ డాక్టర్ అవార్డు' ల ప్రధానోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దేవుడు ఎక్కడున్నాడో కనిపించడు కానీ.. కనిపించే ప్రత్యక్ష దైవం వైద్యుడు అని పేర్కొన్నారు.వైద్యం వ్యాపారం కాకూడదని పేర్కొన్నారు. కార్పొరేట్ వైద్యం ఖరీదుగా మారిన నేటి కాలంలో,వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో ప్రయాణికులతో పాటు..వైద్య కళాశాల లోని వైద్యులు కూడా చనిపోవడం బాధాకరమని,వారికి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.రోగుల ప్రాణాలను కాపాడేందుకు తమ జీవితాన్ని,విలువైన సమయాన్ని కేటాయిస్తూ ఎంతోమంది వైద్యులు తమ అంకితభావాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు.అలాంటి వారిని గుర్తించి అవార్డులను ప్రధాన చేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా హాజరైన మాజీమంత్రి హరీష్ రావు తో కలిసి మధు యాస్కి వైద్యులకు అవార్డులను ప్రధానం చేశారు.







## ఘనంగా శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహావిష్కరణ

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129డివిజన్ సూరారం పరిధిలోని విశ్వకర్మ కాలనీ కమిటీ వారు నూతనంగా ఏర్పాటు చేసిన విరాట్ విశ్వాకర్మ విగ్రహని ఆవిష్కరించిన కుత్బుల్లాపుర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలని అధ్యక్షులు శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు,కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



## కార్పొరేటర్ రావుల శేషగిరి కలిసిన మల్లారెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి 125 గాజులరామారం డివిజన్ మల్లారెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ని కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత మల్లారెడ్డి నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఈవి బ్యాటరీ బైక్ షోరూం ప్రారంభోత్సవం..





**ప్రజావినికిడి,(నాగోల్):**నాగోల్ ప్రధాన రహదారి(నెక్స షోరూం పక్కన)నూతనంగా నెలకొల్పిన బ్యాటరీ బైక్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ఇట్టి షోరూం నిర్వాహకులు ఆనంతుల రాజిరెడ్డి,భారత్ రెడ్డి ని అభినందించారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ప్రజలు బ్యాటరీ వాహనాలు ఎక్కువగా వాడడం జరుగుతుంది అని తెలిపారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణం చేయొచ్చు అని తెలిపారు.అలాగే డబ్బులు కూడా ఆదా కావడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కొత్తపేట కార్పొరేటర్ పవన్,సీనియర్ నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా,మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి,సాగర్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్,ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులు,పలు డివిజన్ల తాజా అలాగే మాజీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,పలు విభాగాల కమిటీ సభ్యులు,మాజీ ధర్మకర్తలు,మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ కోసమే ప్రతిదాడులు



**ఇంటర్నెట్‌డెస్క్‌:** అణుస్థావరాలే లక్ష్యంగా గగనతల దాడులకు దిగిన ఇజ్రాయెల్‌పై అంతే స్థాయిలో ప్రతిదాడి చేసిన ఇరాన్ కీలక ప్రకటన చేసింది. కేవలం ఆత్మరక్షణ కోసమే 'టెల్ అవీవ్'పై దాడి చేయాల్సి వచ్చిందని పేర్కొంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్యను నిలిపివేస్తే.. తాము కూడా దాడులు ఆపేస్తామని ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాక్చీ వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం వరకు వందల సంఖ్యలో క్షిపణులను ఇరాన్ ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో సుమారు 10 మంది మృతి చెందగా.. 200 మంది వరకు గాయపడినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. పరిస్థితులు డిమాండ్ చేస్తే తప్ప ఇజ్రాయెల్‌తో వివాదాన్ని పొరుగుదేశాలకు విస్తరించాలని ఇరాన్ భావించడం లేదని అబ్బాస్ అరాక్చీపేర్కొన్నారు. మరోవైపు టెహ్రాన్ అణ్వాయుధాలు తయారు చేస్తే తమకు ముప్పు ఉందని, దానిని అడ్డుకునేందుకే అణు స్థావరాలపై దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ వాదిస్తోంది. వాటిని సమూలంగా నేలమట్టం చేసేంత వరకు దాడులు కొనసాగిస్తామని చెబుతోంది. ఈ నేపథ్యంలో అబ్బాస్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**ఇజ్రాయెల్‌ది వ్యూహాత్మక తప్పిదం**

ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రమైన 'ది సౌత్ పార్స్ క్షేత్రం' ఇజ్రాయెల్ దాడి చేయడంపై అబ్బాస్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్షేత్రాన్ని ఖతార్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్లు చెప్పిన ఆయన.. ఇజ్రాయెల్ దుందుడుకు చర్యకు ఇదో ఉదాహరణ అని అన్నారు. యుద్ధాన్ని విస్తరించాలన్న కాంక్షతోనే ఇలాంటి ప్రమాదకర చర్యకు పాల్పడిందని వ్యాఖ్యానించారు. "వివాదాన్ని పర్షియన్ గల్ఫ్ వరకు లాగడం ఓ వ్యూహాత్మక తప్పిదం, యుద్ధాన్ని ఇరానియన్ భూభాగం దాటి విస్తరించాలనే ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది" అని అబ్బాస్ అన్నారు.

**డేంజర్ లైన్ దాటేసింది**

అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఇరాన్‌లోని అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ ఇప్పటికే డేంజర్ లైన్ దాటేసిందని అబ్బాస్ అన్నారు. ఇరాన్-అమెరికా మధ్య అణు చర్చలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ తరహా పరిస్థితులు ఎదురుకాకపోతే అమెరికాతో అణు ఒప్పందానికి మార్గం తెరిచే ఉండేదని అన్నారు. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా మద్దతిస్తున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, అగ్రరాజ్యం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోతే ఇజ్రాయెల్ తమపై దాడి చేసి ఉండేది కాదని తెలిపారు. తన తప్పు లేదని అమెరికా నిరూపించుకోవాలంటే ఇజ్రాయెల్ దాడులను బహిరంగంగా ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా టెల్ అవీవ్ చేస్తున్న దాడులపై ఐక్యరాజ్యసమితి ఉదాసీనత చూపిస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిన ఇజ్రాయెల్‌ను కాదని, పాశ్చాత్య దేశాలు ఇరాన్‌ను తప్పుబడుతున్నాయని అన్నారు.

# దొరికిన మాజీ సీఎం విజయ్ రూపానీ భౌతికఖాయం

**గాంధీ నగర్:** భారత విమానయాన రంగంలో అత్యంత ఘోర విషాదం నింపిన అహ్మదాబాద్ ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమాన ప్రమాద మృతులు వివరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఆదివారం ఒంటిగంట సమయంలో గుజరాత్ బీజేపీ సీనియర్ నేత మాజీ సీఎం విజయ్ రుపానీ భౌతికకాయాన్ని వైద్యులు గుర్తించారు. కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన డీఎన్ఏ ఆధారంగా రూపానీ భౌతికకాయాన్ని గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం భౌతికకాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందించే ఏర్పాట్లు ముమ్మరం చేశారు. రాజ్ కోట్‌లో రూపానీ అంత్యక్రియలు జరగనున్నాయి. జూన్ 12న సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన %ూ×%171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే కూలిపోయింది. అందులో ఉన్న 242 మందిలో 241 మంది మరణించారు. మృతుల్లో 68 ఏళ్ల రూపానీ ఉన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోని కూలిపోయింది. విమానాశ్రయ రన్‌వే నుండి కేవలం ఒక కిలోమీటరు దూరంలో ఉన్న మేఘానీ నగరం ప్రాంతంలోని బీజే మెడికల్ కాలేజీ క్యాంపస్ భవనంపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో విమానంలో ప్రయాణికులు సహా, మెడికల్



కాలేజీలో భోజనం చేస్తున్న వైద్య విద్యార్థులు, డాక్టర్లు, క్యాంటిన్‌లో పనిచేస్తున్న సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

# ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు.. భారతీయులకు అడ్వైజరీ

**ఇంటర్నెట్ డెస్క్‌:** ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య దాడులతో పశ్చిమాసియాలో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌లోని భారతీయులకు అక్కడి మన రాయబార కార్యాలయం పలు సూచనలు జారీ చేసింది. దేశంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా.. ఎవరూ భయాందోళనకు గురికావొద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. అదేవిధంగా టెహ్రాన్‌లోని దేశ రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని సూచించింది. "ఇరాన్‌లోని భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులు అప్రమత్తంగా వ్యవహరించాలి. అనవసర ప్రయాణాలు మానుకోవాలి. రాయబార కార్యాలయం సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలి. స్థానిక అధికారులు సూచించిన భద్రతా నిబంధనలు పాటించాలి" అని టెహ్రాన్‌లోని భారత



రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా తెలిపింది. ఓ గూగుల్ ఫాంను పోస్ట్ చేసి.. భారత పౌరులు తమ వివరాలను పొందుపర్చాలని సూచించింది. స్థానిక పరిస్థితులపై తాజా వివరాల కోసం ఓ టెలిగ్రామ్ లింక్‌ను షేర్ చేసింది. అదేవిధంగా హెల్ప్‌లైన్ నంబర్లను పోస్ట్ చేసింది. ఇరాన్‌లోని అణు, ఆయుధ, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ శుక్రవారం భీకర దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో టెహ్రాన్ సైతం ప్రతీకార దాడులకు దిగింది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని, క్షిపణి వ్యవస్థలను సమూలంగా నిర్మూలించడమే తమ ధ్యేయమని నెతన్యాహు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ ప్రయత్నంలో ఇది ఆరంభం మాత్రమేనని, మరిన్ని వైమానిక, క్షిపణి దాడులు చేపడతామని చెప్పారు. ఈ క్రమంలోనే ఇరాన్ ఆయుధ తయారీ కర్మాగారాల సమీపంలో నివసించే పౌరులు తక్షణమే ఆ ప్రదేశాలను ఖాళీ చేయాలని ఐడీఎఫ్ కోరింది.

# వీరంతా మృత్యువును తప్పించుకున్నారిలా..

**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం చరిత్రలో పెను విషాదంగా నిలిచిపోనుంది. ఈ ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న మొత్తం 242 మంది ప్రయాణికులలో 241 మంది మృతి చెందారు. విశ్వాస్ రమేష్ అనే ప్రయాణికుడు మాత్రం ప్రమాదం నుంచి బయపడ్డారు. అయితే తల్లి మాట కారణంగా యమన్ వ్యాస్, సరైన పత్రాలు లేక జామిని, ప్రియా పటేల్, ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి భూమి చౌహాన్ ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ప్రమాదం జరిగిన జూన్ 12న గుజరాత్‌కు చెందిన యమన్ వ్యాస్ అదే విమానంలో ఎక్కేందుకు ఇంటి నుంచి బయలుదేరారు. కుమారునికి వీడ్కోలు పలికే సమయంలో వ్యాస్ తల్లి భావోద్వేగానికి లోనయ్యింది. 'కొన్ని రోజులు ఇక్కడే ఉండవచ్చు కదా' అని అడిగింది. అంతే తల్లి ప్రేమకు తలొగ్గిన వ్యాస్ వెంటనే తన విమాన టికెట్‌ను రద్దు చేసుకున్నాడు. ఈ విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకెన్లకే నేల కూలింది. విమాన ప్రమాదం వార్త వినగానే యమన్ దిగ్భ్రాంతికి లోనయ్యారు. తన తల్లే తనను కాపాడిందని ఆయన మీడియాకు తెలిపారు. యమన్ వ్యాస్ కొన్నేళ్లుగా యూకేలో పనిచేస్తున్నారు. రెండేళ్ల తర్వాత వడోదర వచ్చారు. తన కుటుంబంతో కొన్ని రోజులు ఉన్నాక, తిరిగి లండన్‌కు బయలుదేరారు. అయితే అతని తల్లి పట్టుబట్టడంతో తన ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు. దీంతో ఆయన విమాన ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అహ్మదాబాద్‌లోని చంద్లోడియాకు చెందిన జామిని, ప్రియా పటేల్ కూడా ప్రమాదం నుంచి బయటపడ్డారు. వీరు తమ స్నేహితుని



ఆహ్వానం మేరకు ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానంలో లండన్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. వీరు విజిటర్ వీసాపై ప్రయాణానికి బయలుదేరారు. అయితే వీరి దగ్గర కొన్ని పత్రాలు లేని?? కారణంగా, విమానం ఎక్కేందుకు అనుమతి లభించలేదు. దీంతో నిరాశగా ఇంటికి తిరుగుముఖం పట్టారు. ఇంతలో విమాన ప్రమాదం గురించి వారికి తెలిసింది. ఇదేవిధంగా భారత్‌కు వచ్చిన బ్రిటన్ నివాసి భూమి చౌహాన్ అహ్మదాబాద్‌లో భారీ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దీంతో ఆమె విమానాశ్రయానికి చేరుకోవడంలో ఆలస్యమైంది. దీంతో ఆమె విమానం ఎక్కలేకపోయారు.

## పుణెలో ఘోర ప్రమాదం



ఇంటర్నెట్ డెస్క్: పుణెలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న ఓ వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది. పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు పోటెత్తారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అనేక మంది నదిలో కొట్టుకుపోయారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. పలువురిని రక్షించినప్పటికీ.. అనేక మంది జాడ తెలియరాలేదు. ఇంద్రాయణి నదిపై ఈ ఇనుప వంతెనను 30 ఏళ్ల క్రితం నిర్మించినట్లు స్థానిక ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది కేవలం కాలినడక మార్గమే. ప్రమాద సమయంలో వంతెనపై దాదాపు 100 మంది ఉన్నారని, అందులో అనేక మంది ఒడ్డుకు చేరుకున్నప్పటికీ పలువురు గల్లంతయ్యారని చెప్పారు. ఇదిలాఉంటే, మహారాష్ట్రలో అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పుణెతోపాటు, పింప్రీ చించ్వాడ్ ప్రాంతాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## నా భార్యకింకా తెలియదు..!



**అహ్మదాబాద్:** ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానం బీజే మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ఓ టీ స్టాల్ వెనక కూలింది. ఆ టీ కొట్టు నడిపే సీతాబెన్ అనే మహిళ ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకుంది. కాలిన గాయాలతో బతికి బయటపడింది. చెట్టుకింద టీస్టాల్లో నిద్రపోతున్న 14 ఏళ్ల కుమారుడు ఆకాశ్ మాత్రం మంటలకు బలయ్యాడు. తన వెనకగా చెలరేగుతున్న మంటల నుంచి సీతాబెన్ తప్పించుకుని పరుగెత్తుకుంటూ వస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఐసీయూలో కోలుకుంటున్న ఆమె మీడియాతో మాట్లాడింది. "నేను విమానాన్ని చూడలేదు. కానీ భారీ శబ్దం విన్పించింది. వెంటనే మంటలు, పొగ కమ్ము కుంటుండటంతో ఏమీ కన్పించకుండా పోయింది. భయపడి పరుగులు తీశాను" అంటూ గుర్తు చేసుకుంది.

**నా భార్యకింకా తెలియదు**

సీతాబెన్ భర్త సురేశ్‌కుమార్ కూడా ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. "ప్రమాద సమ యంలో నేను ఇంట్లో ఉన్నా. టీ స్టాల్లో ఉన్న నా భార్యకు ఆకాశ్ లంచ్ బాక్స్ తీసుకెళ్లాడు. తర్వాత అక్కడే పడుకుని ప్రమాదానికి బలైపో యాడు" అంటూ కన్నీటిపర్యంతమయ్యాడు. "ఈ ఘోరం గురించి నా భార్యకు ఇంకా చెప్పలేదు. నా కొడుకు మృతదేహం గుర్తించలేనంతగా కాలిపోయింది. దాంతో పరీక్షల నిమిత్తం నా డీఎన్ఏ నమూనా ఇచ్చా" అంటూ గుండెలవిసేలా రోదించాడు.

## జిప్‌లైన్ తెగడంతో 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డ బాలిక



**ఇంటర్నెట్ డెస్క్:** జిప్‌లైన్ తెగడంతో ఓ బాలిక కింద పడి తీవ్ర గాయాలపాలైన ఘటన మనాలీలో వెలుగు చూసింది. దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డ బాలికకు పలు చోట్ల ఫ్రాక్చర్‌లు అయ్యాయి. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన బాలిక (12) త్రిష బిజ్వే మనాలీలో విహారయాత్రకు వెళ్లిన సందర్భంగా ఈ ప్రమాదం జరిగింది. జిప్‌లైన్ ద్వారా లోయమీదుగా కిందకు వస్తుండగా ఒక్కసారిగా తాడు తెగింది. దీంతో, చిన్నారి దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి లోయలో పడిపోయింది. చిన్నారిని తీవ్ర గాయాలయ్యాయని కుటుంబసభ్యులు తెలిపారు. శస్త్రచికిత్స కూడా జరిగిందని అన్నారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు బాధిత బాలిక తండ్రి తెలిపారు. ఇదిలా ఉంటే.. ఆదివారం ఉత్తరాఖండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. డెహ్రాడూన్ నుంచి కేదార్‌నాథ్ వెళ్తున్న సమయంలో గౌరికుండ్, త్రిజుగి నారాయణ్ మధ్య హెలికాప్టర్ కూలిపోయింది. ఇది ఆర్యన్ కంపెనీకి చెందిన హెలికాప్టర్ అని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కారణంగా సమాచారం. అంతకుముందు మరో హెలికాప్టర్ కూడా ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ వరుస ప్రమాదాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సీరియస్ అయ్యారు. హెలీ సర్వీసులపై స్పెషల్ ఆపరేషన్ ప్రొసీజర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య

**లక్నో:** మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. ఉత్తర ప్రదేశ్ నుంచి కోల్‌కతా బయల్దేరాల్సిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో సిబ్బంది ప్రయాణాన్ని నిలిపివేశారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం.. ఆదివారం (జూన్15)న ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లోని హిండన్ విమానాశ్రయం నుంచి ఎయిరిండియాకు చెందిన ఎయిరిండియా విమానం కోల్‌కతాకు బయల్దేరాల్సి ఉంది. అయితే, ఎయిర్‌పోర్టు నుంచి విమానం టేకాఫ్ అవ్వాల్సి ఉండగా.. సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో అప్రమత్తమైన పైలెట్ వెంటనే విమానాన్ని నిలిపివేశారు. సాంకేతిక లోపంపై సమాచారం అందుకున్న ఇంజినీర్లు విమానంలో తలెత్తిన సమస్యను పరిష్కరించే పనిలోపడ్డారు. ఫలితంగా, భద్రతా కారణాల దృష్ట్యా టేకాఫ్ వాయిదా పడింది. తిరిగి విమాన కార్యకలాపాలపై అంతరాయం ఏర్పడింది.

# దేశ సమైక్యతను దెబ్బతీస్తున్న మోడీ విధానాలు

**రాజ్యాంగ రక్షణకు అట్టడుగు వర్గాలు ఐక్యం కావాలి -కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు.**

**సంగారెడ్డి జూన్ 15 ప్రజావినికిడి:**
మతవిద్వేషాలే లక్ష్యంగా పెట్టుకొని కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ దేశ సమైక్యత సమగ్రతలకు విఘాతం కలిగిస్తుందని భారతదేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని రాజ్యాంగ రక్షణ కోసం అట్టడుగు వర్గాలు ఐక్యం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు ఆదివారం సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్ లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కెవిపిఎస్ సంగారెడ్డి జిల్లా స్థాయి శిక్షణ తరగతులలో ఆయన కులం మతం వర్గ దృక్పథం అనే అంశంపై క్లాస్ బోధించారు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు ఆయన మాట్లాడుతూ మార్క్స్ పూలే అంబేద్కర్ స్ఫూర్తితో శ్రామిక వర్గఐక్యతను సాధించాలని తద్వారా కుల నిర్మూలన జరుగుతుందన్నారు మోడీ పాలనలో దేశంలో సామాజిక న్యాయంపై ప్రభుత్వ రంగ సంస్థలపై తీవ్రమైన దాడులు కొన సాగిస్తోందన్నారు. దళిత జనాభా ప్రకారం సబ్ ప్లాన్ నిధులను కేంద్ర బడ్జెట్ లో కేటాయించకుండా మోసం చేస్తుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ రిజర్వేషన్లపై కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ద్దాడిచేస్తుందని విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు .




ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ రంగ సంస్థలకు అప్పజెప్పుతుందన్నారు. ప్రైవేట్ రంగ సంస్థలలో రిజర్వేషన్ లు అమలు చేయకపోవడంతో రాజ్యాంగ హక్కులను దళితులు , బలహీన వర్గాలు పొందలేక పోతున్నారని అన్నారు. బిజెపి పాలనలో ప్రతి రోజు ఆరుగురు దళిత మహిళలు అత్యాచారానికి గురువుతున్నారని అన్నారు వీటిని నియంత్రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. దళితులపై అత్యధికంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే దాడులు కొనసాగుతున్నాయని అన్నారు. మోడీ మనువాద విధానాలపై రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం సమరశిల పోరాటాలు కొనసాగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించి ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయల అంబేద్కర్ అభయ హస్తం ప్రకటించి అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూరాజీవ్ యువ వికాస్ ద్వారా ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి రుణాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వివిధ షరతులను పెట్టి రాజీవ్ వికాస్ పథకానికి అనర్హులుగా ప్రకటిస్తే లబ్ధిదారులతో కెవిపిఎస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని తెలిపారు.విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీలకు 25 శాతం ఉచిత ప్రవేశాన్ని కల్పించే విధంగా ప్రభుత్వం నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మద్దూరి శివకుమార్, సుభాష్ కొఠారి నరసింహులు మల్లేష్, గణపతి, రాజు దాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరస్‌గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ జయశ్రీ మృతిపై
# ఎమ్మార్పీఎస్ బృందం ఆగ్రహం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**జూన్ 16 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ ఎమ్మార్పీఎస్ జిల్లా బృందం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రతినిధి బృందం కరస్‌గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించింది. ఇటీవల జరిగిన గర్భిణీ మహిళ జయశ్రీ మరణం గురించి సమగ్ర సమాచారం సేకరించింది. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి వేదనను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగాఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ,




"ప్రసూతి సమయంలో సరైన వైద్య సేవలు అందకుండా, ఆసుపత్రి వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే జయశ్రీ ప్రాణాలు కోల్పోయారు. ఇది కేవలం వైద్య తప్పిదమే కాకుండా, వ్యవస్థాపిత అసమర్థతకు నిదర్శనం," అని అన్నారు.

**ఎమ్మార్పీఎస్ బృందం ప్రభుత్వానికి పెడుతున్న డిమాండ్లు:**
1. జయశ్రీ మృతి పై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి.
2. బాధ్యులైన వైద్య సిబ్బందిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి.
3. బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.
4. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి.
5. ప్రతి గర్భిణీకి ప్రోటోకాల్ ప్రకారం వైద్యం అందించేలా సమగ్ర విధానం రూపొందించాలి.

ఇంకా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ స్పష్టం చేస్తోంది. లేదంటే ఎమ్మార్పీఎస్ ఉద్యమ బాట పట్టే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది.

# నేను పిలిస్తే బిజెపిలోకి
# చిరంజీవి వస్తారు

**పార్టీలోకి ఎవరు వస్తానన్నా**
**ఆహ్వానించేందుకు సిద్ధం**
**స్థానికసంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే**
**పోటీచేస్తాం**
**మా ప్రధాన ప్రత్యర్థికాంగ్రెస్సే**
**బిజెపి అధ్యక్ష పదవికి రెండుసార్లు**
**క్రియాశీలక సభ్యుడైఉంటేనే అర్హత**
**ఈటల రాజేందర్‌కు ఈ నిబంధన**
**వర్తించదు**
**మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**
**చిట్‌చాట్**





హైదరాబాద్:**జూన్ 15 ప్రజావినికిడి:** భారతీయ జ నతా పార్టీ (బీజేపీ)లోకి ఎవరైనా వస్తానంటే పిలిచేందుకు తాను సిద్ధంగా ఉన్నానని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అన్నారు. తాను పిలిస్తే తన మాట కాదనకుండా పిలవగానే చిరంజీ వి వస్తారని వ్యాఖ్యానించారు. ఇప్పటికే చా లా మంది సినీ ప్రముఖులకు బీజేపీతో సం బంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. కొందరు పార్టీలో చేరి మంత్రులు కూడా అయ్యారని, కొందరు మాత్రం పార్టీకి ప్రచారం చేశారని పేర్కొన్నారు. ఆదివారం కిషన్‌రెడ్డి మీడియా తో చిట్ చాట్‌లో మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్ష ఎంపికపై కొందరు చేస్తున్న ప్రచారం నిజం కాదని ఖండించారు. బీజేపీ అధ్యక్ష పదవికి రెండు సార్లు క్రియాశీల సభ్యుడై ఉండాలని, అయితే సీనియర్ నాయకుడు ఈటల రాజేందర్‌కు ఈ నిబంధన వర్తించదని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీగా ఆయన ఇప్పటికే గెలిచినందున ఆ నిబంధన వర్తించదని స్పష్టం చేశారు. బీజేపీలో తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ వాళ్ళు చెప్పగలరా? అని ప్ర శ్నించిన కిషన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో తర్వాత అధ్యక్షుడు ఎవరో అందరికీ తెలుసునని వ్యా ఖ్యానించారు. బిజెపిలో అనేక అంశాల ఆధారంగా నాయకత్వ బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో తమకు ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఒకటే అంటూ ఎవరో చెప్పిన దానికి తాము సమాధానం చెప్పాల్సిన అవస రం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ, అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. స్థానిక అంశాలనే అజెండాగా తీసుకుని ఎన్నికలకు వెళతామని చెప్పారు.
స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ప్రజలకి తెలియజేయాలని ఆయన నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా బీజేపీ నియమించిన మండల అధ్యక్షులలో 50 శాతం పైగా బీసీలు ఉన్నారని తెలిపారు. సంస్థాగత ఎన్నికలు పూర్తి కాగానే ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేస్తామని వెల్లడించారు. ఉచిత పథకాలకు బీజేపీ వ్యతిరేకం కాదని, అయితే రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు పథకాలు అందించాలన్నది తమ ఉద్దేశ్యమని వివరించారు.
అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వాలనే అంశం రాష్ట్ర విభజన చట్టంలోనే ఉందని, దాని ప్రకారమే కేంద్రం నడుచుకుంటుందని అన్నారు. తెలంగాణకు టెక్స్‌టైల్ ప్రాజెక్టు, జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ పార్క్, పసుపు బోర్డు కేంద్రమే ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ సహకరిస్తుందని, హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్రం సహకరిస్తుందని తెలిపారు. అసదుద్దీన్ ఒవైసీ దేశ వ్యాప్తంగా ఒక నేతగా ఎదగాలని అనుకుంటున్నారని అన్నారు. బీజేపీని ఓడించేందుకు తెలంగాణలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ తో కలిసి పని చేస్తుందని విమర్శించారు.

# ప్రమాదశవాత్తు విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి



**తాండూరు జూన్ 15 ప్రజావినికిడి:**
పెద్దేముల్ మండల పరిధిలోని ఎర్రగడ్డ తాండ (ఆత్కూర్ తాండ ) లో ఓ వ్యవసాయ పొలంలోని బోరు వద్ద నీరు త్రాగడానికి వెళ్లిన మూగ జీవి ప్రమాదశవాత్తు విద్యుత్ షాక్ తగిలి మృత్యు చెందింది.శనివారం శాంతా బాయి అను పశువుల కాపరి రోజు మాదిరి పశులను మెతకు తీసుకెళ్లిన క్రమంలో తిరిగి గ్రామానికి వస్తున్న దారిలో వ్యవసాయ బోరు వద్ద నీరు త్రాగడానికి వెళ్లిన ఆవు ట్రాన్సపార్మర్ ను తగిలి అక్కడే మృతి చెందింది. రైతు ను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారుద

# నిన్న రాత్రి కలేర్ మాజీ జడ్పీటీసీ స్వప్న గుండు మోహన్ స్వగృహంలో చిరుత సంచారం

**యోగక్షేమలు అడిగిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ,**



**సంగారెడ్డి జూన్ 15 ప్రజావినికిడి:**
నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హార్ మండలం బీబీపేట్ గ్రామంలో గుండు మోహన్ గారి స్వగృహంలో మోహన్ స్వగృహంలో చిరుత సంచార విషయం లో భయబ్రాంతులకు గురైన విషయం తెలుసుకొని యోగక్షేమలు అడిగిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ జడ్పీటీసీ స్వప్న గుండు మోహన్ గారి స్వగృహం బీబీపేట్ లో నిన్న చిరుత సంచరిస్తుంటే భయబ్రాంతులకు గురైన విషయం తెలుసుకొని వారి స్వగృహం కీ పోయి దైర్యం గా ఉండాలని చేపిన,చంద్రశేఖర్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైన భూనిర్వశిస్తులతో సమావేశమైన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి,వారితో పాటు మాజీ ఎంపీపీ సత్యనారాయణ. సాయిలు ఎస్సీ సెల్ మండలం అధ్యక్షులు. సంతోష్ రెడ్డి. ప్రవీణ్ రెడ్డి చిన్న.అర్జున్.బీ రాజు.దయానంద్ తదితరులు గ్రామ నేతలు రైతు లు పాల్గొన్నారు



# తల్లితండ్రి కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం

**పెద్దపల్లి జూన్ 15 ప్రజావినికిడి:**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కటికనపల్లి గ్రామంలో నిరుపేదస్తుడైన చెవుల మద్ది రాయలింగు 7 రోజుల క్రితం అకాల మృతి చెందగా మృతుని భార్య నర్సవ్వ ఇంతక ముందే మృతి చెందింది వీరి ఇద్దరికీ కొడుకు కూతురు ఉన్నారు, కొలుముల దామోదర్ యాదవ్ 5000 పంపారు ఈ కార్యక్రమంలో ఇంచర్జి వేల్పుల నాగరాజు,ఆవుల .మహేష్, పొన్నం కృష్ణ, జంగిలి రాజయ్య,చెపురి శేఖర్,పాలమాకుల సందీప్ రెడ్డి,బోనగిరి పెద్దలు,ముల్కల చందు ,లింగంపల్లి నారాయణ,%ణతీ% ప్రభాకర్ చెవులమద్ది రమేష్,తదితరులు పాల్గొన్నారు,

# గద్దర్ అవార్డును మరో నంది అవార్డుగా మార్చేశారా ?

## : ప్రొఫెసర్ కంచ ఐలయ్య



హైదరాబాద్ :**జూన్ 15 ప్రజావినికిడి:** గద్దర్ అవార్డుల ప్రెజెంటేషన్ సినిమా నటుల, రాజకీయ నాయకుల వ్యవహారంగా మారిందని ప్రొఫెసర్ కంచ ఐలయ్య అన్నారు. తెలంగాణ సంస్కృతిని భూస్వామ్య స్థితి నుంచి ప్రజాస్వామ్య రూపంలోకి మారడంలో గణనీయ పాత్ర పోషించి, ఆడి, పాడిన వందలాది మంది కళాకారులను, ప్రజా గాయకులను, పాటల రచయితలను తెలంగాణ ప్రభుత్వం మరచిపోవడం చాలా విచారకరమని ఆయనన్నారు.గద్దర్ కు చాలా దగ్గరి మిత్రుడినైన నేను, గద్దర్ ను కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వమని ఒప్పించిన వాడినని అయినా తనకు కూడా గద్దర్ అవార్డుల ఫంక్షన్‌కు ఆహ్వానం రాలేదని, ఇలా చాలా మందికి రాలేదన్నారు. రాహుల్ గాంధీకి, తెలంగాణ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నానని. అందుకు ప్రతిగా దూషణలు, బెదిరింపులు ఎదుర్కొంటున్నానని కంచ ఐలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గద్దర్ పేరిట అవార్డు ప్రకటించడం ద్వారా తెలంగాణ కళలు, సంస్కృతిలో కొత్త విప్లవం మొదలవుతుందని భావించానన్న ఆయన ఇప్పుడు సినిమా రంగాన్ని ఏయే కులాలు ఆధిపత్యం చేస్తున్నాయో, ఎవరు పెత్తనం చేస్తున్నారో మనకందరికీ తెలుసన్నారు. వారు తెలంగాణ ప్రజల సంస్కృతి పట్ల ఎలాంటి వైఖరితో ఉంటారో కూడా మనకు తెలుసని చెప్పారు. గద్దర్ అవార్డును మరో నందీ అవార్డుగా మార్చేశారా? అంటూ వ్యాఖ్యానించారు.సినిమా అంటేనే డబ్బు కోసం అన్నట్లు ఉందని, ఇలా డబ్బు సంపాదనే లక్ష్యంగా పెట్టుకున్న సినిమా సంస్కృతిని మార్చి, పూలే తరహా కొత్త తెలుగు సినిమా నిర్మాణ సంస్కృతిని తీసుకురావాలని గద్దర్ అవార్డు ద్వారా ఆశించామని ఐలయ్య అన్నారు. కాని అటువంటి కొత్త ప్రారంభం ఎక్కడా కనిపించలేదని, అవార్డు జ్యూరీలో ఒక్క జానపద కళాకారుడు కూడా లేడని, ఉన్న వారందరూ డబ్బు కోసం పనిచేసే సినిమా కళాకారులేనని తెలిపారు. ప్రజల కళలకు ప్రాతినిధ్యం ఎక్కడ? జ్యూరీలో గద్దర్ సాంస్కృతిక ప్రతినిధి ఎక్కడ ? గద్దర్ పాపులర్ పాట అయినా పొడుస్తున్న పొద్దుమీద అనే పాటకు ప్రాతినిధ్యం వహించే ఎస్సి, ఎస్టి, ఓబిసి కళాకారులు ఎక్కడ? అని ఆయన ప్రశ్నించారు. గద్దర్ అంటేనే ప్రజా పాట అని, అవార్డు ప్రదానం చేసే సమయంలో అటువంటి ప్రజా పాటల, ప్రజా కళాకారులకు సంబంధించిన ప్రజా కళల ప్రతినిధులు ఎక్కడ? అంటూ నిలదీశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# కుబేర'అసలైన పాన్ ఇండియా సినిమా

## శేఖర్ కమ్ముల -హైదరాబాదులో నాగార్జున, ధనుష్‌ల 'కుబేర' చిత్ర ప్రీ రిలీజ్ వేడుక

అక్కినేని నాగార్జున, ప్రముఖ తమిళ నటుడు ధనుష్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో, విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రం 'కుబేర'. ఈ యాక్షన్ డ్రామా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా, చిత్ర బృందం ఆదివారం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడుకను అట్టహాసంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. ఈ వేదికపై నాగార్జున, ధనుష్, దర్శకుడు శేఖర్ కమ్ముల, రష్మిక తదితరులు సినిమా విశేషాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, ధనుష్‌తో కలిసి నటించడం చాలా సంతోషంగా ఉందని, ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. "ఇది పూర్తిగా శేఖర్ కమ్ముల సినిమా. మేమంతా కేవలం పాత్రధారులం మాత్రమే. శేఖర్ తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి ఈ చిత్రాన్ని అద్భుతంగా తీశారు. మమ్మల్ని కూడా మా కంఫర్ట్ జోన్‌ల నుంచి బయటకు తీసుకువచ్చారు," అని నాగార్జున తెలిపారు. 'మాయాబజార్' సినిమాలో ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీ రంగారావు వంటి మహానటులు ఉన్నప్పటికీ, ఆ సినిమాకు దర్శకుడు కేవీ రెడ్డి ఎలా హీరోనో, అలాగే 'కుబేర' చిత్రానికి శేఖర్ కమ్ముల హీరో అని ఆయన ప్రశంసించారు. చాలా కాలం తర్వాత ఈ సినిమాతో తనకు అసలైన టీమ్ వర్క్ కనిపించిందని, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి మరో ప్రధాన బలమని కొనియాడారు. త్వరలో 'శివ' సినిమా రీ రిలీజ్ అవుతుందని అభిమానులకు శుభవార్త తెలిపారు.

నటుడు ధనుష్ మాట్లాడుతూ, వేదికపై ప్రదర్శించిన తన ఏవీ (ఆడియో విజువల్) చూస్తుంటే తన తండ్రి గుర్తుకొచ్చారని, ఆయన వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు. "ఈ సినిమా కోసం శేఖర్ సర్ చాలా శ్రమించారు. 'కుబేర' తమిళంలో నాకు 51వ సినిమా కాగా, తెలుగులో ఇది నా రెండో చిత్రం. నిజానికి 'సార్' సినిమా కంటే ముందే శేఖర్ గారు నాకు ఈ కథ చెప్పారు. ఇందులో నటించే అవకాశం కల్పించినందుకు ఆయనకు ధన్యవాదాలు," అని ధనుష్ పేర్కొన్నారు. నాగార్జున గారితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, రష్మిక చాలా కష్టపడి పనిచేసే నటి అని ప్రశంసించారు. ఈ సినిమాపై దర్శకుడు శేఖర్ కమ్ములకు ఉన్న నమ్మకం చూస్తుంటే తనకు భయంగా ఉందని ధనుష్ సరదాగా వ్యాఖ్యానించారు.

దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, ఆహ్వానించగానే విచ్చేసిన రాజమౌళికి కృతజ్ఞతలు తెలిపారు. "సినిమా పనులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి, అందుకే తెలుగు మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వలేకపోతున్నాను. పనులు పూర్తి కాగానే ప్రమోషన్లలో చురుగ్గా పాల్గొంటాను," అని అన్నారు. "నా దృష్టిలో 'కుబేర' సినిమా నాకు తల్లి లాంటిది. ధనవంతుడైనా, పేదవాడైనా తల్లి ప్రేమలో ఎలాంటి మార్పు ఉండదు. ఇలాంటి కథను తెరకెక్కించే




అవకాశం రావడం నా అదృష్టం. నా గత సినిమాల విషయంలో సరస్వతీ దేవి తలవంచుకోకుండా ఉంటే చాలు అనేవాడిని. కానీ, ఈ సినిమాను సరస్వతీ దేవి తల ఎత్తుకుని చూస్తుంది. ఇది గర్వంతో చెబుతున్న మాట కాదు. మీరు ఇప్పటి వరకు చూడని ఒక కొత్త అంశంతో ఈ సినిమా రూపొందింది. ఇది అసలైన పాన్ ఇండియా సినిమా, అందరికీ కనెక్ట్ అవుతుంది. ఇందులో ఎమోషన్, కామెడీ, థ్రిల్ అన్నీ ఉంటాయి," అని శేఖర్ కమ్ముల ధీమా వ్యక్తం చేశారు.

ఇది తన శైలికి భిన్నమైన సినిమా అని చాలామంది అంటున్నారని, కేవలం తనకే కాదు, తెలుగు సినిమాల్లోనే ఇది ఒక ప్రత్యేకమైన చిత్రమవుతుందని అన్నారు. కథ విషయంలో చైతన్య పింగళి సహాయం చేశారని తెలిపారు. నాగార్జున గారితో స్నేహపూర్వక వాతావరణం ఉన్నప్పటికీ, ఆయన్ను డైరెక్ట్ చేయడం కొంత టెన్షన్‌గా అనిపించిందని, స్క్రిప్ట్ వినగానే నటించడానికి అంగీకరించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం కూడా ఆయన షూటింగ్‌కు వచ్చేవారని గుర్తు చేసుకున్నారు. ధనుష్ పోషించని పాత్ర అంటూ లేదని, నటనలోనే కాకుండా అన్ని విభాగాల్లో ఆయనకు పట్టుందని కొనియాడారు. చెప్పినట్టుగానే పాత్ర కోసం సన్నబడ్డారని, ఫస్ట్‌షాట్‌తోనే ఆయన నటనకు తాను ఇంప్రెస్ అయ్యానని శేఖర్ కమ్ముల వివరించారు.నటి రష్మిక మందన్న మాట్లాడుతూ, "నా సినీ ప్రయాణానికి సంబంధించి ఇక్కడ ప్రదర్శించిన వీడియో చూస్తే భయమేసింది. ఇన్ని పాత్రలు పోషించానా అని ఆశ్చర్యం కలిగింది," అన్నారు. ఒక సినిమా పూర్తవడానికి ఏడాది సమయం పడుతుందని, ఆ సమయంలో చిత్ర బృందంతో మంచి అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. తాను తన కుటుంబాన్ని కలిసి ఏడాది అయిందని అన్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నటించాలన్న తన కల ఈ సినిమాతో నెరవేరిందని, ఆయన ఎక్కువగా రియల్ లొకేషన్లలోనే షూటింగ్ చేస్తారని తెలిపారు. నాగార్జున గారితో ఇది తన రెండో చిత్రమని, ఆయన మంచి నటుడే కాకుండా మంచి వ్యక్తి అని ప్రశంసించారు. ధనుష్‌తో కలిసి మరిన్ని సినిమాల్లో నటించాలని ఉందని, ఈ చిత్రంలోని తమ కెమిస్ట్రీ ఆ అవకాశాలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాలని ఉంది



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ డబ్బింగ్ సినిమాలతో తెలుగువారికి సుపరిచితమే. ఇక సార్(సినిమాతో తెలుగులో స్ట్రైట్ ఫిల్మ్ చేసి మరింత దగ్గరయ్యాడు. సార్ సినిమాతో మంచి హిట్ అందుకున్న ధనుష్ ఇప్పుడు కుబేరసినిమాతో మరోసారి తెలుగువారిని పలరించబోతున్నాడు. శేఖర్ కమ్ములదర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అమిగోస్ క్రియేషన్స్ లోని సునీల్ నారంగ్, పుష్కర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో ధనుష్ సరసన రశ్మికనటిస్తుండగా అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడమే కాకుండా భారీ అంచనాలను రేకెత్తించింది. ఇక జూన్ 20 న కుబేర రిలీజ్ కు రెడీ అవుతుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మేకర్స్ తాజాగా కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు దర్శక ధీరుడు రాజమౌళి ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఇక ఈ వేడుకలో భాగంగా ధనుష్ తన మనసులోని మాటను బయటపెట్టాడు. ధనుష్ మల్టీ టాలెంట్ అన్న విషయం అందరికీ తెల్సిందే. హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్, సింగర్, మ్యూజిక్ కంపోజర్, డ్యాన్సర్.. ఇలా అన్నింటిలో కూడా ధనుష్ సిద్ధహస్తుడు. తమిళ్ లో మంచి మంచి సినిమాలకు దర్శకత్వం వహించి విజయాలను అందుకున్నాడు.తెలుగులో ఒకవేళ డైరెక్ట్ చేయాల్సి వస్తే ఏ హీరోతో సినిమా చేయాలనుకుంటారు అన్న ప్రశ్నకు ధనుష్ తడుముకోకుండా పవన్ కళ్యాణ్ పేరు చెప్పాడు. దీంతో వేదిక మొత్తం దద్దరిల్లింది. మొదటి నుంచి కూడా ధనుష్ కు పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమానం. తెలుగు హీరోల్లో తన ఫేవరేట్ హీరో కూడా పవన్ కళ్యాణ్ అని ఎన్నోసార్లు చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఇప్పుడు కాకపోయినా భవిష్యత్ లోనైనా ఈ కాంబో సెట్ కావాలని పవన్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.



# రాజా సాబ్ ప్రమోషన్స్ షురూ..!




రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న రాజా సాబ్ సినిమా ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. సినిమా నుంచి కొన్నాళ్లుగా అప్డేట్స్ లేవని ఫ్యాన్స్ అసంతృప్తిగా ఉండగా ఫైనల్ గా సినిమా రిలీజ్ డేట్ తో పాటు టీజర్ రిలీజ్ ని ప్రకటించారు. మారుతి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న రాజా సాబ్ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. రాజా సాబ్ సినిమా టీజర్ ని ఈ నెల 16న రిలీజ్ ఫిక్స్ చేశారు. ఐతే సినిమా టీజర్ రిలీజ్ ని కూడా భారీగా ప్రమోట్ చేస్తున్నారు. హైదరాబాద్ పోసెట్టిగూడ ఎయిర్ పోర్ట్ దారిలో ప్రభాస్ రాజా సాబ్ హెూర్డింగ్ పోస్టర్ కనిపించింది. ఎయిర్ పోర్ట్ వెళ్తూ వస్తున్న వాళ్లకు ఆ బ్యానర్ ఎట్రాక్ట్ చేస్తుంది. రాజా సాబ్ సినిమాను వీలైంత భారీగా ప్రమోట్ చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారు. రాజా సాబ్ సినిమాను మారుతి పకడ్బందీ ప్లానింగ్ తో తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ఈ సినిమా మరోసారి బాక్సాఫీస్ పై ప్రభాస్ మాస్ స్టామినా ఏంటన్నది ప్రూవ్ చేస్తుందని అంటున్నారు. థ్రిల్లర్ జోనర్ లో సరికొత్త కథ కథాంశంతో రాజా సాబ్ వస్తుంది. ఈ సినిమా విషయంలో ఇన్నాళ్లు ఫ్యాన్స్ చేసిన వెయిటింగ్ కి పర్ఫెక్ట్ ఫీస్ట్ ఇస్తుందని అంటున్నారు. ప్రభాస్ రాజా సాబ్ టీజర్ సోమవారం రిలీజ్ కాబోతుంది. ఈ టీజర్ తోనే సినిమాపై మరింత అంచనాలు పెంచేలా చేస్తున్నారు. రాజా సాబ్ సినిమా డిసెంబర్ 6న రిలీజ్ లాక్ చేశారు. ప్రభాస్ సినిమా రిలీజ్ అంటే పాన్ ఇండియా లెవెల్ లో భారీ హైప్ వస్తుంది. అందుకు తగినట్టుగానే సినిమా వసూళ్లు మోత మోగిస్తుంది. రాజా సాబ్ సినిమా రిజల్ట్ ఎలా ఉంటుంది.. మళ్లీ ఫ్యాన్స్ కి మాస్ ఫీస్ట్ అందిస్తాడా అన్నది చూడాలి. సలార్ 1, కల్కి 2898 సినిమాలతో ప్రభాస్ అదరగొట్టగా ఆ సినిమాల హిట్ మేనియా కొనసాగించేలా రాజా సాబ్ రాబోతుంది. ఈ సినిమాను హిందీ లో కూడా భారీగా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. అంతేకాదు వరల్డ్ వైడ్ గా ప్రభాస్ రాజా సాబ్ హైయెస్ట్ థియేటర్ లో రిలీజ్ అవుతుందని తెలుస్తుంది.

# ఫెదర్ క్వీన్ ఊర్వశి రౌతేలా



బాలీవుడ్, టాలీవుడ్‌లో పరిచయం అవసరం లేని పేరు ఊర్వశి రౌతేలా. ఈ పంజాబీ బ్యూటీ ఓవైపు మెయిన్ స్ట్రీమ్ సినిమాలు చేస్తూనే, స్పెషల్ నంబర్లలోను నర్తిస్తోంది. ఇటీవల ఎన్బీకే సరసన దబిడి దిబిడిపాటతో మరోసారి దేశవ్యాప్తంగా యూత్ ని ఆకర్షించింది. ప్రముఖ క్రికెటర్ పంథ్‌తో డేటింగ్ గొడవలతోను ఊర్వశి పేరు మార్మోగింది. క్రికెటర్ తో వివాదం తనను బాగా ఫేమస్ అయ్యేలా చేసంది. ఇక తానేం చేసినా తనను తాను సమర్థించుకుంటూ తెలివిగా ముందుకు సాగిపోతోంది ఈ పంజాబీ బ్యూటీ. ఇటీవలే కేన్స్ -2025 ఉత్సవాల్లోను ప్రత్యక్షమైన ఊర్వశి.. తనను ఫలానా హాలీవుడ్ స్టార్స్ మెచ్చుకున్నారని, క్వీన్ ఆఫ్ కేన్స్ అని పిలిచారని కామెంట్ చేసి దొరికిపోయింది. ఇక ఊర్వశిపై కామెంట్లు చేసేందుకు ఒక సెక్షన్ నెటిజనులు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు. అందువల్ల నిరంతరం ఊర్వశి ట్రోలింగ్ కి గురవుతోంది. తాజాగా ఈ భామ స్టన్నింగ్ ఫోజ్ ఒకటి ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. వైట్ అండ్ వైట్ లుక్ లో ఊర్వశి నిజంగా స్టన్నర్ గా కనిపిస్తోంది. ఇది ఊలు, అందమైన ఫెదర్స్ తో ఎంతో భారీతనంతో డిజైన్ చేసిన లెహంగా. దీనికోసం పక్షుల ఫెదర్స్ ని ఉపయోగించుకున్న తీరు ఆకట్టుకుంది. ఊర్వశి ఈ కొత్త డిజైనర్ లుక్ లో చాలా ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఈ ఫోటోషూట్ ని షేర్ చేయడమే గాక దీనికి అందమైన క్యాప్షన్ ని ఇచ్చింది. మన ఆత్మలు దేనితో తయారు చేసినా.. అతడి హృదయం నా హృదయం ఒకటే! అని లవ్ సింబల్ ని షేర్ చేసింది. మొత్తానికి ఊర్వశి నిరంతరం తన ఉనికిని చాటుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. ఇప్పుడు వైట్ అండ్ వైట్ ఫెదర్ లెహంగాలో ఎంతో ముగ్ధ మనోహరంగా కనిపిస్తోంది.

# అవార్డు వచ్చినవాళ్లు స్వయంగా వచ్చి స్వీకరించాలి



%'ప్రభుత్వం నుంచి అవార్డ్స్ వస్తున్నాయంటే చాలా జాగ్రత్తగా పురస్కారాలను స్వీకరించాలి. ఇది ఇండస్ట్రీలోని అందరికీ చెబుతున్నాను. భవిష్యత్‌లో ప్రభుత్వ పురస్కారాల ప్రకటన వచ్చినప్పుడు ఆ తేదీని డైరీలో నోట్ చేసుకొని... అవార్డు వచ్చినవాళ్లు స్వయంగా వచ్చి స్వీకరించాలి. నా విజ్ఞప్తిని అందరూ అర్థం చేసుకుంటారని భావిస్తున్నాను' అని నిర్మాత, తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు అన్నారు. శనివారం నిర్వహించిన తెలంగాణ గద్దర్ అవార్డుల వేడుక విజయవంతమైన సందర్భంగా ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిల్‌రాజు మాట్లాడుతూ 'షూటింగ్స్ ఉన్నా పక్కనపెట్టి పురస్కార గ్రహీతలు స్వయంగా అవార్డ్ ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరవ్వాలి. అది మన బాధ్యత. త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సినీ పురస్కారాలను ఇవ్వబోతోంది. అందరికీ చెబుతున్నా... గుర్తు పెట్టుకోండి. ప్రభుత్వంతో సామరస్యపూర్వకంగా ముందుకెళ్లాల్సిన బాధ్యత ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరిపైన ఉంది' అని చెప్పారు. 'గద్దర్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించి విజయవంతం చేశాం. ఆరునెలల నుంచి పడిన కష్టం ఫలించినందుకు చాలా ఆనందంగా ఉంది. సినీ పరిశ్రమలోని వారంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు బావుందంటూ చాలామంది ప్రశంసిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613